# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 13- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 303 | పేజీలు 05 | వెల : 6/-


# నేడే పోలింగ్

- ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభం
- 17 లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీకి ఎన్నికలు
- లోక్‌సభ బరిలో 525 మంది, కంటోన్మెంట్ బరిలో 15 మంది
- రాష్ట్రంలో 3,32,32,318 మంది ఓటర్లు
- నిర్దేశిత సమయానికి క్యూలో ఉన్న వారికే ఓటేసేందుకు అనుమతి
- పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఈసీ పకడ్బందీ చర్యలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్‌సభ నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి నేడు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం రాత్రికల్లా ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకు పోలింగ్ అధికారులు(పీవో) మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఏజెంట్లనుంచి ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని నివృత్తి చేసి ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభిస్తారు. సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 13 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు, మిగతా 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35,809 పోలింగ్ కేంద్రాల్లో 3,32,32,318 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి వరుసలో నిలబడే వారికి ఎంత సమయమైనా ఓటు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి జీపీఎస్ వాహనంలో కేటాయించిన స్ట్రాంగ్ రూంలకు తరలిస్తారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాటికి మూడంచెల భద్రత కల్పిస్తారు. ఇన్నర్ సర్కిల్‌లో కేంద్ర దళాలు, సెకండ్ సర్కిల్‌లో స్టేట్ రిజర్వ్ దళాలు, చివరి సర్కిల్‌లో స్థానిక పోలీసులు పహారా కాస్తారు. రాష్ట్రంలో ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

## అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 525 మంది అభ్యర్థులు

రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 525 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధానంగా ముఖాముఖి పోటీ నెలకొని ఉంది. బీజేపీ బలంగా ఉన్న కరీంనగర్, సికింద్రాబాద్, నిజామాబాద్ లాంటి కొన్ని నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ ఉందని భావిస్తున్నారు. పార్టీ మారి ఇతర పార్టీ అభ్యర్థులుగా బరిలో నిలిచిన దానం నాగేందర్, కడియం కావ్య, బీబీ పాటిల్, రంజిత్ రెడ్డికి ఈ ఎన్నికలు అగ్నిపరీక్షగా మారనున్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి, లోక్‌సభకు పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాజిరెడ్డి గోవర్ధన్‌లకు సైతం ఈ ఎన్నికలు చావోరేవో తేల్చనున్నాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. డబ్బు, అధికారం, కులం, తదితర అంశాల ప్రాతిపదికన హోరాహోరీగా సాగిన ఎన్నికల సంగ్రామంలో ఓటర్లు ఎవరిని కనికరించారన్నది జూన్ 4న తేలనుంది.

## ఈవీఎంలు మొరాయిస్తే రీప్లేస్

పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలు మొరాయిస్తే ఈసీ నిబంధనల ప్రకారం సెక్టర్ ఆఫీసర్లు మార్చనున్నారు. ఇందుకోసం 25 శాతం ఈవీఎంలను అదనంగా అన్ని నియోజక వర్గాల వారీగా అందుబాటులో ఉంచారు. చిన్న చిన్న సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే బాగు చేసేందుకు వాటిని సరఫరా చేసిన ఈసీఐఎల్ కంపెనీ ఇంజినీర్లు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఇద్దరేసి చొప్పున అందుబాటులో ఉంటారు.

### ధనస్వామ్యంగా మారిన

# ప్రజాస్వామ్యం?

**రాజకీయ ఎన్నికల స్టాక్ మార్కెట్‌లో నష్టాల బాట పట్టిన ఓటు విలువ?**

**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు విలువ రూ.2500 నుండి రూ. 5000 వరకు పలికిన ధర.?**

**పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఓటు రూ.300 నుండి రూ.500 వరకు పడిపోయి నష్టాల బాట పట్టిన ఓటరు ?**

**అయోమయంలో ఓటు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

స్టాక్ మార్కెట్లలో డాలర్ విలువతో రూపాయి మారకం విలువ మారుతున్నట్లు వజ్రాయుధం లాంటి ఓటు విలువ కూడా అసెంబ్లీ ఎన్నికల నాడు పలికిన ఓటు విలువ పార్లమెంట్ ఎన్నికల్లో అమాంతంగా స్టాక్ మార్కెట్ కుప్పకూలినట్లు ఓటు విలువ రూ. 300లకు చేరుకొని ఓటర్లకు ఆశ్చర్య పరుస్తుంది. వార్డ్ మెంబర్స్ స్థాయి నుండి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించబడే అత్యున్నత పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించాలన్న భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు ఒక్కటే. స్టాక్ మార్కెట్లలో ధరలు హెచ్చు తగ్గుదలలు చోటు చేసుకున్నట్లుగా ఓటు విలువ అసెంబ్లీ ఎన్నికల్లో ధర పలికింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఎన్నికలు రాగానే ఓటు ధరలో ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయినట్లు ఓటర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటు విలువ రూ. 2500 నుండి రూ. 5000ల వరకు ధర పలికి లాభాల బాటలో పయనించింది. కానీ నాలుగు నెలల్లో వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో సగటు ఓటర్లు తమ ఓటు హక్కు విలువ అమాంతంగా రూ. 300 నుండి రూ. 400ల వరకు పడిపోవ డంతో ఓటర్లు నష్టాల బాట పడుతున్నారు. స్టాక్ మార్కెట్‌లోభారీ ధరల పలికిన బంగారం ధరలు పార్లమెంట్ ఎన్నికల నాటికి శాంతించినట్లు ప్రజాస్వామ్యానికి అయి పట్టు ఓటు విలువ రికార్డ్ స్థాయిలో గరిష్ట స్థాయికి దిగిపోవటం పట్ల ఓటర్లు ఆశ్చర్యచకితులవుతున్నారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం. దేశ అత్యున్నత పార్లమెంట్లో ఒక ఓటు ప్రధాన మంత్రుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ వజ్రాయుధం లాంటి ఒక్క ఓటు తేడాతో తన పదవిని ఆనాడు కోల్పోయారు. అదేవిధంగా 1999లో అప్పటి ఎండీఏ ప్రభుత్వం ఒక్క ఓటుతో కుప్పకూలి పోయింది. అటువంటి ఓటు రాను రాను ధనస్వామ్యంగా మారిపోయి ప్రజాస్వామ్యానికే సవాల్ గా మారుతుంది. ఒకే ఎన్నికకు మరో ఎన్నిక లో ఓటర్లు తమ ఓటుకు నోటు హక్కుగా మారుస్తూ ప్రజాస్వామ్యానికే అపహాస్యంచేసే స్థాయికి దిగటంతో భవిష్యత్తులో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని పరిశీలకులు బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక భువనగిరి లోకసభ స్థానం నుండి బరిలో ఉన్న అభ్యర్థులను మరికొన్ని గంటల వ్యావధిలో ఓటర్లు తమ అభ్యర్థిని ఎన్నుకోబోతున్నారు. భువనగిరి లోకసభ సెగ్మెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, మునుగోడు, నకరికల్, తుంగతుర్తి, జనగాం, ఆలేరు ,భువనగిరి నియోజకవర్గాల పరిధిలోని మొత్తం ఓటర్లు 18,09,241 లక్షలు కాగా అందులో పురుషులు 8,98,416 ఓటర్లు కాగా 8,10,090 స్త్రీ ఓటర్లు, 79 ఇతర ఓటర్లు 2141 పోలింగ్ కేంద్రాలలో బరిలో ఉన్న 39 అభ్యర్థులలో ఒక అభ్యర్థిని పార్లమెంటుకు పంపేందుకు తమ ఓటు హక్కును వినియోగించు కోబోతున్నారు.



# తడిసిన ధాన్యం కొనండి

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అకాల వర్షాలకు తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. తడిసిన ధాన్యం గురించి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల్లో గాలి వాన, పిడుగులు, వడగళ్ళు పడి పంట నష్టం జరిగిన విషయం తెలిసిందే. దీనిపై ఆదివారంనాడాయన వివరాలు తెప్పించుకుని పరిశీలన చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున జిల్లాల్లో కలెక్టర్లు, ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందిన ఘటనపై సీఎం విచారం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ సంక్రాంతి రికార్డు బ్రేక్

**9 నుంచి 11 వరకు 1.42 కోట్ల మంది ప్రయాణం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సార్వత్రిక ఎన్నికల వేళ సంక్రాంతి రికార్డును టీఎస్ఆర్టీసీ బ్రేక్ చేసింది. సంక్రాంతి సీజన్‌తో పోలిస్తే 10శాతానికి పైగా ప్రయాణికులు ఆర్టీసీని వినియోగించుకొన్నారని టీఎస్ఆర్టీసీ తెలిపింది. ఈ నెల 9 నుంచి 11 వరకు సుమారు 1.42 కోట్ల మందికిపైగా ప్రయాణించారని వెల్లడించింది. ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఏపీ వైపునకు ఇప్పటివరకు 590 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయగా.. తాజాగా హైదరాబాద్ విజయవాడ రూట్‌లో 140 సర్వీసులను ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ కోసం పెట్టింది. ఆయా బస్సుల్లో దాదాపు 3 వేలకుపైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం **http://tsrtconline.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని టీఎస్ఆర్టీసీ కోరింది. హైదరాబాద్ నుంచి జిల్లాలకు 1500 ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ నడుపుతున్నది. జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ తదితర ప్రాంతాల నుంచి ఈ బస్సులు బయలుదేరుతున్నాయి.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 13-05-2024



## ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి...



**ఆర్డీఓ రాజేశ్వర్..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నేడు జరిగే పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని బోధన్ ఆర్డీవో, అసిస్టెంట్ ఎన్నికల అధికారి అంబదాస్ రాజేశ్వర్ సిబ్బందికి సూచించారు. సోమవారం జరిగే లోక్ సభ ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బందికి బోధన్ పట్టణంలోని విజయమేరీ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డిఓ అంబాదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 246 పోలింగ్ కేంద్రాలలో 2,023,096 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఓటర్లు తమ దగ్గర ఉన్న 13 గుర్తింపు కార్డులలో ఏ ఒక్క గుర్తింపు కార్డుతోనైనా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారిణి అలియాస్ విజ్ పంపిణీ కేంద్రానికి విచ్చేసి చేపడుతున్న పంపిణీ తీరును పరిశీలించారు. తహసీల్దార్ గంగాధర్, సిబ్బంది ఉన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

**ఎటువంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా**
**పోలింగ్ సామాగ్రిని అందించాలి**
**సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది**
**చేరుకునేలా పర్యవేక్షించాలి**
**అధికారులను ఆదేశించిన రిటర్నింగ్ అధికారి,**
**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం సందర్శించారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి డిచ్పల్లి సీఎంసీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎం ల పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సహాయ ఏఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త పుట్టినరోజు వేడుకలను నిజామాబాద్ నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధన్పాల్ మాట్లాడుతు తనపై ఉన్న అభిమానంతో తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఇంత పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ఇందూర్ ప్రజల ఆధారాభిమానాలు ఎల్లపుడు ఉండాలని, అలాగే తన పుట్టిన రోజు సందర్భంగా ఇందూర్ లో ప్రజలు అందరు ఓటు హక్కు వినియోగించుకొని పోలింగ్ బూత్ లలో 100 శాతం పోలింగ్ జరిగేలా కార్యకర్తలు, నాయ కులు కృషి చేసి తన పుట్టినరోజు బహుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు నారాయణ, బట్టు రఘువేంద్ర, మల్లేష్ యాదవ్, నాయకులు నాగరాజు, వీరేందర్, రాకేష్, కార్తీక్, మురళి, సతీష్, కర్ణ వర్ధన్, శిలా శీను, నరేష్ గౌడ్ టింకు, దీపక్, సురేష్, బట్టికిరి ఆనంద్, కులచారి సంతోష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధన్ పాల్ పుట్టినరోజు సందర్భంగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పుట్టినరోజు సందర్భంగా వైద్య ఆరోగ్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ పాల్గొని ఉచిత శిబిరన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మర్వాడీ గల్లీలో డిఎస్ న్ కార్యాలయంలో ఇందూర్ బ్లడ్ బ్యాంకు వారు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ బిజెపి నాయకులు, అభిమానులు దాదాపు 100 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.

## 104 అనాధాశవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత

**వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కాశీలోని**
**మణికర్ణిక ఘాట్ వద్ద సాంప్రదాయంగా కర్మకాండ**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం మానవత్వం. తెలిసిన వారికి సాయ పడటం మంచితనం. మరి మరణించిన వ్యక్తి ఎవరో. ఎక్కడి వారో అనాధగా తనువు చాలిస్తే మరణించింది మనలాంటి మనుషులేనని, అందరు మనవాళ్ళేనని అంతిమ సంస్కారం ఆత్మీయంగా చేయడం నిజంగా కరుణతత్వంమే. దేహం విడిచిన జీవిని అక్కున చేర్చుకునే అపార దైవత్వం మానవత్వమే. నిజమైన దైవత్వంగా భావిస్తు అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తుంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ. ఇప్పటికి 104 అనాధ శవాలకు అంత్య క్రియలు నిర్వహించారు. వారి మెబైల్ ఎక్కువ చావు కబుర్లే మోసుకోస్తుంది. వెంటనే అంత్యక్రియలకు సర్వం సిద్ధం చేస్తారు. ఏ మతమైతే ఆ సంప్రదాయ పద్ధతిగా నిర్వహిస్తారు. వారిని చూస్తే వారి దగ్గరివారు ఏవరైనా పోయారెమె అని పిస్తుంది. కాని నిజానికి చనిపోయిన అనాధలను వారు మునుపెన్నడు చూసి కూడా ఉండరు. వారికి అదొక భాధ్యతగా భావిస్తుంటారు. బ్రతికున్నప్పుడు అండగా ఉండలేకపోయాం.. కనీసం మరణించాకా కూడా అనాధగా ఎందుకు సాగనంపాలి. మనం మనుషులం. మానవత్వం కలిగిన వాళ్ళం.. ఇది మన భాధ్యత అంటుంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ. చనిపోయిన ఆ అనాధల ఆత్మలకు శాంతి చేకురేలా కాశీ లోని మణికర్ణిక ఘాట్ వద్ద కర్మ కాండలను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. మనిషికి మనిషి భారమౌతున్న ఈ రోజుల్లో ఇలాంటి పుణ్య కార్యక్రమాలను చేస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఎందరో ఆదరాభిమానాలను అందుకోవడమే సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, కాసుల సాయితేజ, భాస్కర్, సంజీవ్, నీవాస్, భాస్కర్ చారి, పాల్గొన్నారు.

## దేశ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలు వైభవంగా తీసుకురావడం అభినందనీయం

**ప్రముఖ కవి డాక్టర్ గణపతి అశోక్ శర్మ**
**గణపతిసంస్కార భారతి ఇందూరు ఆధ్వర్యంలో**
**అయోధ్య వైభవం పుస్తకావిష్కరణ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

భారతదేశ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలు, శ్రీరాముని రూపంలో ఆయోధ్య వైభవంగా జిల్లా కవులందరు కవితా సంకలనంగా తీసుకురావడం అభినందనీయమని ప్రముఖ కవి గణపతి అశోక్ శర్మ అన్నారు. నగరంలోని హరిచరణ్ మార్వాడీ స్కూల్ లో సంస్కార భారతి ఇందూరు ఆధ్వర్యంలో అయోధ్య వైభవం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడు నరేందర్ భాయ్ షా, గౌరవ అతిథులుగా డాక్టర్ గణపతి అశోక్ శర్మ, వక్తగా కృష్ణశాస్త్రి విజయ భాస్కర్, ఇందూరు జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ చామకూర శ్రీనివాస్ రెడ్డి, రాజ్కుమార్ సుభేధర్, దస్తగిరి, గంట్యాల ప్రసాద్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అతిధుల చేతులు మీదుగా అయోధ్య వైభవం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గణపతి అశోక్ శర్మ మాట్లాడుతూ శ్రీ రాముని కిర్తిని, అయోధ్య వైభవాని జిల్లా కవులందరు కవితలు రాయడం అభినందనీయమని అన్నారు. సంస్కార భారతి ద్వారా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గోప్ప విషయమన్నారు. పలువురి వక్తల ప్రసంగాలు సభలో పాల్గోన్న అందరిని అమాంతంగా ఆకట్టుకుంది. ముఖ్య వత్తగా విచ్చేసిన క్రిష్టశాస్త్రి విజయభాస్కర్ అయోధ్య మందిర నిర్మాణంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయులను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా మందిర నిర్మాణ చరిత్రను కూలంకషంగా వివరించారు. ఈ ప్రసంగం ఆశాంతం ఆహుతులను అలరించింది. అనంతరం అయోధ్య వైభవం పుస్తకానికి సంబంధించి కవితలు రాసిన కవులందరికి ప్రశంసా పత్రాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కవులు, సంస్కార భారతి ప్రతినిధులు, సాహితి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా ఎన్నికల పోలింగ్ చేపట్టాలి

**పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగుల కు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి**
**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లులి**
**పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు**
**పొడగించిన ఎన్నికల కమిషన్**
**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్రాజ్**
**ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా ఎన్నికల పోలింగ్ జరిగేలా చూడాల్సిన బాధ్యత పోలింగ్ సిబ్బంది దే నని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ నియోజకవర్గం కు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో , మెదక్ నియోజకవర్గం కు సంబంధించి ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ ను నిర్వహించాలనీ చెప్పారు. ఉదయం 05.00 గంటలకే మాక్ పోలింగ్ చేపట్టాలన్నారు. ఉదయం 07.00 గంటలకు వాస్తవ పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని నివేదించాలనీ అన్నారు. ఈవిఎంలకు ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా, ఏమైనా సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు నివేదించాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నిబంధన ల మేరకు సీల్ వేసి రిసెప్షన్ కేంద్రాలలో అప్పగించాలనీ చెప్పారు. లిసజావుగా ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఎన్నికల సామాగ్రి పంపిణీ కి పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగిందని తెలిపారు ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. నియోజవర్గాల కేంద్రంలోని పంపిణీ కేంద్రం నుండి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, లు 277 పోలింగ్ కేంద్రాలలో 28 రూట్లలో (61) బస్సుల ద్వారా 1280 మంది పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రితో తరలి వెళ్లడం జరిగిందని చెప్పారు. ప్రజలకు తమ ఓటు హక్కు వినియోగంపై సూచనలు సలహాలు ఇస్తూ నిర్భయంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి డబ్బు గాని మద్యం గాని పంపిణీ చేసినట్లు ఏమైనా ఫిర్యాదులు అందినట్లయితే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రజలందరూ సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రశాంత ,పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ రమాదేవి డి. ఎస్. పి రాజేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత తాసిల్దారులు పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# మతోన్మాద, మనువాద శక్తులను ఓడించండి



**జర్నలిస్ట్ ఫోరం నాయకుడు ఎండి మునీర్**
**ప్రముఖ కవి సుందిళ్ల రాజయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, మనువాద శక్తులను ఓడించి, లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని జర్నలిస్ట్ ఫోరం నాయకులు జర్నలిస్ట్ ఫోరం నాయకుడు ఎండి మునీర్, ప్రముఖ కవి సుందిళ్ల రాజయ్య లు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు ఎంతో కీలకమని, బిజెపికి ఓటు వేస్తే ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగే అవకాశం అధికంగా ఉన్నాయన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోపాటు ఆయన కల్పించిన రిజర్వేషన్లు సైతం తొలగిస్తామని బిజెపి ఎంపీలు పదేపదే చెబుతున్నారని గుర్తు చేశారు. ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో పారిశ్రామిక విధ్వంసంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరం చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, 10 సంవత్సరాల్లో ఏడు లక్షలు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ప్రధాని మోడీ దని విమర్శించారు. సెక్యులర్ వాదులంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్నారని తెలిపారు. దేశ ప్రగతి ప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
13-05-2024


# అభివృద్ధికి ఆమడ దూరం తుంగతుర్తి గ్రామం

**కంపు కొడుతున్న మురికి కాలువలు**

**ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టింపులేని ప్రత్యేక అధికారుల పాలన**

టైమ్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండలం కేంద్రమైన నాల్గవ వార్డ్ వెంపటి రోడ్డులో డ్రైనేజ్ కాలువ మురికి కంపు పేరుకొని కంపుకొడుతున్నయని డ్రైనేజీలో మురికి నీరు చేరి కాలనీవాసులు విష జ్వరాలతో బాధపడుతున్నారనీ గత రెండు సంవత్సరాల నుండి పంచాయతీ అధికారులను ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోని నాధుడే లేడు.వెంపటి రోడ్డు నుండి ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు నిరంతరం అక్కడ నుండే వెళ్తూ చూడని పరిస్థితి డ్రైనేజ్ కాలువలు శుభ్రం నాల్గవ వార్డు కాలనీవాసులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతు అధికారులు నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని చూసి చూడనట్టుగా వెళ్తున్నారని డ్రైనేజీలు వ్యవస్థ శుభ్రం చేయవలసిందిగా కాలనీవాసులు కోరుతున్నారు.ఎస్సీ కాలనీలో మురికి కాలువలు శుభ్రపరచక అపరిశుభ్రతతో



కంపు కొడుతున్న మురికి తో కాలనీవాసులంతా అవస్థలు ఎదుర్కొంటున్నామని తుంగతుర్తి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురికి కాల్వల శుభ్రత పట్ల గ్రామ కార్యదర్శికి గ్రామ ప్రత్యేక అధికారికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు మండుతున్న ఎండలతో మురికి వాసన అద్వాన్నంగా తయారైందని కంపు కొడుతున్న మురికి కాలువలతో ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజల అవస్థలు పట్టించుకునే అధికారులు లేరని ఆ గ్రామ ప్రజల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది.అసలు దగ్గర పడుతున్న పార్లమెంట్ ఎన్నికలు ఎన్నికల్లో అధికారులు బిజీ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక అధికారుల పాలన గ్రామ ప్రజలకు శాపంగా మారిందని గ్రామ శుభ్రత పట్ల ఏమాత్రం పట్టించుకోవడంలేదని తుంగతుర్తి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.అపరిశుభ్రతతో కంపు కొడుతున్న మురికి కాలువల పట్ల సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రజలు అనారోగ్యం గురి కాకుండా చూడాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు

## పోలింగ్ కేంద్రం లో ఓటింగ్ సమాచారం త్వరిత గతిన అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సమాచారం త్వరిత గతిన అందించాలని సిబ్బందికి సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆదివారం సిబ్బందితో మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం, ఓటర్ల హాజరు సమాచారం త్వరిత గతిన ఉన్నతస్థాయి అధికారులకు అందించాలని,ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటర్ల హాజరు, పోలింగ్ శాతం అందించి పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,ఎఓ యునాస్, ఎలక్షన్ సూపరిండెంట్ హర్దీప్ సింగ్, ఈడియం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రతల మధ్య కౌంటింగ్ హాల్ స్ట్రాంగ్ రూంకు పోస్టల్ బ్యాలెట్ల తరలింపు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీఎంసీ కళాశాలలోని స్ట్రాంగ్ రూం కు ఆదివారం తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్వీయ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల నుంచి వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను ముందుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్ట్రాంగ్ రూంలో భద్రపర్చగా, వాటిని పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రత్యేక కంటైనర్ వాహనంలో ఆదివారం కౌంటింగ్ సెంటర్ స్ట్రాంగ్ రూం కు చేర్చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ తో పాటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్లను జాగ్రత్తగా భద్రపర్చి, స్ట్రాంగ్ రూంకు సీల్ వేశారు.

## బిక్కనూర్ మండలంలో 144 సెక్షన్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఎస్సై సాయి కుమార్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది




టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అకాల వర్షాల కురుస్తున్నందున పలువురు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండలంలోని 18 గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది తమ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జెసి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

వరి ధాన్యం కొనుగోలు వేగాంతం చేయాలని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్ర మోహన్ అధికారులకు సూచించారు. మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్ఓ రమేష్ బాబు వ్యవసాయ అధికారి రాధా, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ స్వామి,డైరెక్టర్లు, రైతులు ఉన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తగా ఉండండి



**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

వాతావరణ అసమతుల్యత భారీ వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు పిడుగుపాటుతో రైతులు మరణించడం ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం అని కలెక్టర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు హుటాహుటిన క్షేత్రస్థాయిలో రైతు కుటుంబాలను పరామర్శించడానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిసిఎస్ఓ లను పంపిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం వర్షాలకు తడిసిన కూడా ప్రతి గింజ కొనుగోలు చేస్తాం శనివారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వాతావరణ అసమ సమతుల్యత నేపథ్యంలో రానున్న రెండు మూడు రోజుల్లో పిడుగు న్నాడు వ్యక్తం చేశారు లతో కూడిన భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు కొనుగోలు కేంద్రాల రైతులు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు పడినప్పుడు పిడుగులు కూడా పడతాయని ధాన్యం తడవకుండా కాపాడుకోవడం కోసం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు వెళ్ళవద్దని ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని, సూచించారు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసిన కూడా ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని చెప్పారు.అకాల వర్షం పిడుగులతో మెదక్ జిల్లా శంకరంపేట ఏ మండలంలోని రామోజీపల్లి గ్రామంలో ఈరోజు ఆదివారం సాయంత్రం 2.45 నిమిషాల ప్రాంతంలో జరిగిన పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందిన శ్రీ పాల్వంచ శ్రీరాములు నగేష్, వయస్సు 43 సంలు మరియు శివరాజ్ అలియాస్ విశాల్ వయస్సు 13 సం గార్లు పిడుగు పాటు కారణంగా మరణించడం జరిగిందని తెలిపారు మరణించిన రైతు కుటుంబాలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం తరఫున రావలసిన అన్ని సహాయక సహకారాలను ఎన్నికల నియమ నిబంధనల లోబడి అతి త్వరలో అందిస్తామని వివరించారు

## పార్లమెంట్ పోలింగ్కు సర్వం సిద్ధం.. ఆర్డీవో రమేష్ రాథోడ్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రేపు జరిగే పోలింగ్కు సర్వం సిద్ధం చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ అన్నారు. ఆదివారం ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఆయన మాట్లాడారు 258 పోలింగ్ బూత్లకు 26 రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నియోజకవర్గంలో 12 మోడల్ పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటుని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 7 గంటల వరకు నిర్వహించే పార్లమెంట్ పోలింగ్ లో ఓటర్లు ప్రభుత్వం ధ్రువీకరించిన గుర్తింపు పత్రాలను ఓటర్ స్లిప్ వెంట తీసుకెళ్లి ,పోలింగ్ అధికారులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి, ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లు విజయ వంతం అయ్యేలా ఇటు అధికారులు అటు ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఓటుకు నోటుతో కోల్పోతున్న ప్రశ్నించే హక్కు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




నోటు తీసుకొని ఓటు వేస్తుండటంతో మనమే స్వతహాగా పాలకులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కోల్పోతున్నామని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజలింగం మోతే ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఎంతో పవిత్రమైనదని, దానిని వజ్రాయుధంగా మార్చుకోవాల్సింది గా సూచించారు. స్వార్థ రాజకీయ నాయకులు ప్రజలను డబ్బు, మద్యంతో ప్రలోభాలకు గురి చేస్తున్నారని, చిన్నచిన్న ప్రలోభాలకు లోనై ఓటును నిర్వీర్యం చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించాలన్న, ప్రజల జీవితాలు, తలరాతలు మారాలన్న ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఓటు వేసి సరైన పాలకులను ఎన్నుకోవడం మార్గమని సూచించారు. నోటుకు ఓటును అమ్ముకోకుండా, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటే, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు.

## కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి

**ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సోమవారం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులకు పూర్తి వేతనంతో కూడిన సెలవును ఇచ్చి, కార్మికులంతా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా యాజమాన్యాలు అవకాశం కల్పించాలని ఐ ఎన్టీ యూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ ఆదివారం ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు పోలింగ్ రోజైన సోమవారం సెలవు దినం ప్రకటించకపోతే తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోలేకపోతారని తెలిపారు. దూర ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి, పని చేసుకుంటున్న గ్రామీణ ప్రాంత కార్మికులు తమ గ్రామాల్లో ఓటు వేయలేక,ఓటు హక్కును కోల్పోతున్నారన్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని యాజమాన్యాలు పోలింగ్ రోజైన సోమవారం సెలవు ప్రకటించేలా జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి బీమోజు కుశకుమార్ ఆచారి ఆధ్వర్యంలో జగద్గురు ఆదిశంకరాచార్య చిత్రపటానికి అత్యంత భక్తిశ్రద్ధలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు, ఆలయ కమిటీ సభ్యులు ఆకునూరి లక్ష్మీనారాయణ, కటుకోజ్వల వేణు, నూతి తిరుపతి, గుగ్గిల్ల రవీంద్ర చారి, వలబోజు రాజవీరు, కొండపాక శ్రీనివాస్, బోనాల శ్రీనివాస్, ఇనుగుర్తు రాజ మొగిలి, శ్రీపాద వెంకటేశ్వర్లు, దేవరకొండ రాజేందర్, వలబోజు కిషోర్, మొగులోజు సాయి, కందుకూరి రమణా చారి, అబ్బోజు నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ కోరారు. పట్టణంలోని గాంధీ నగర్ లో ఆదివారం ప్రజలకు ఓటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల రోజును సెలవుదినంగా కాకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, ఎన్నికల్లో పాల్గొని, 100 శాతం పోలింగ్ నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ఓటింగ్ జరిగినప్పటికీ, పట్టణంలో యువకులు పూర్తిస్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. ఈసారి యువత పెద్ద సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వృద్ధులు, వికలాంగులకు ఇబ్బంది కలగకుండా సొసైటీ ఆధ్వర్యంలో ఆటో సౌకర్యం కల్పించడం జరిగిందని, అవసరమైన వారు తమను సంప్రదించాలన్నారు. ఓటు వేసే ప్రతి ఒక్కరు తమ భవిష్యత్తు, తమ పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని, సరైన అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజ్ కుమార్, మహిళా సభ్యురాలు గిన్నారపు స్రవంతి, రాజమణి, సభ్యులు చిలుముల రాజు, గోపాల్, రామకృష్ణ, షారుక్ బృత్వీ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 13-05-2024
4

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు

## రాచకొండ సిపి తరుణ్ జోషి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ఎన్నికలు సజావుగా సాగేలా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు.మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పలు డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్లలో ఎన్నికల ఏర్పాట్లను సిపి తరుణ్ జోషి ఆదివారం పరిశీలించారు.నేడు జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను మరియు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆయన సైనిక్ పురి భవన్స్ కళాశాల, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, గుర్రంగూడా లోని స్ఫూర్తి కళాశాల,మేడ్చల్ లోని హోలీ మేరీ కళాశాలలోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు.అక్కడి స్ట్రాంగ్ రూమ్,డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ కేంద్రాలకు సబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ మరియు భద్రత ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే మార్గంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు,అక్కడ ఏర్పాటు చేయాల్సిన గార్డు వ్యవస్థ గురించి పలు సూచనలు అందజేశారు.కౌంటింగ్ ఏజెంట్లు మరియు కౌంటింగ్ అధికారులు కలవకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మెటల్ బారికేడ్ వ్యవస్థ యొక్క ప్రయోజనాలు వివరించి,వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక సూచనలు ఇచ్చారు.అవసరాన్ని బట్టి పలు వరుసలలో కౌంటింగ్ టేబుల్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిపి తరుణ్ జోషి వెంట ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, మల్కాజి గిరి డీసీపీ పద్మజ, ఏసిపిలు మరియు ఇతర అధికారులు సిపి వెంట ఉన్నారు.

# సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ శారదా నగర్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చలివేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ తమ కాలనీలో గల 200 మందితో కలసి గత 15 సంవత్సరాలుగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం ఏర్పాటు చేసుకొని నిర్వహించడం జరిగిందన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు శారదా నగర్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మంచినీరుతో పాటు మజ్జిగ కూడా అందించడం జరుగుతుందన్నారు.ఎస్ ఆర్ డి సి స్కూల్ సహకారంతో గత రెండు సంవత్సరాలుగా వేసవి కాలంలో మంచినీరు మజ్జిగ వితరణ చేయడం జరిగిందన్నారు. ఛైర్మన్ విఆర్కే హనుమంతరావు, వైస్ ఛైర్మన్ రఘురామయ్య, సెక్రటరీ హరి ప్రసాద్, జాయింట్ సెక్రటరీలు శివాజీ కుమార్, ఆంజనేయులు,కేర్ టేకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా డా. విజన్ కేర్ ఆప్టికల్స్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



వనస్థలిపురం డివిజన్ శాంతినగర్‌లో ఆదివారం నూతనంగా డాక్టర్ విజన్ కేర్ ఆప్టికల్స్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజన్ కేర్ ఆప్టికల్స్ నిర్వాహకులు మూల మహేష్ గౌడ్ మాట్లాడుతూ హయత్ నగర్ వనస్థలిపురం పరిసర ప్రాంతాల వినియోగదారుల కోసం శాంతినగర్ లో డాక్టర్ విజన్ కేర్ ఆర్టికల్స్ ప్రారంభించామని, కంటి సమస్యలు ఉన్న వినియోగదారులకు అనుభవజ్ఞులైన కంటి వైద్యుల పర్యవేక్షణలో కంటి పరీక్షలు నిర్వహించి వారి సమస్యను గుర్తించి వారికి తగిన మందులతో పాటు కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ ఆప్టికల్స్ లో నాణ్యత తో కూడిన కళ్లద్దాలు సరసమైన ధరలకు అందరికీ అందుబాటులో అందించడం జరుగుతుందన్నారు. నూతన ఆప్టికల్స్ ప్రారంభోత్సవం సందర్భంగా 20 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని మూల మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ గౌడ్,శివ శంకర్ గౌడ్, బాల్ రాజ్, బుర్ర సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అనే వజ్రాయుధాన్ని ఓటర్లందరూ వినియోగించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సరైన వ్యక్తిని ఎన్నుకోవలసిన అవసరం ఉన్నదని అందుకు ఓటు అనే వజ్రాయుధాన్ని వినియోగించుకొని దేశాభివృద్ధిలో ప్రతి ఓటరు భాగస్వామి అవ్వాలని డాక్టర్ జహీదాబేగం ఓటర్లకు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎల్బీనగర్ సెగ్మెంట్ పరిధిలోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో సెక్టర్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ జహీదా బేగం ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న తోటి సెక్టార్ ఆఫీసర్ లతో కలసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించిన కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘానికి డాక్టర్ జహీదాబేగం ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఓటరు భారతీయ పౌరుడిగా తన బాధ్యతను గుర్తెరిగి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తమకు నచ్చిన నాయకుడుని ఎన్నుకొని తమను తాము పాలించుకునే గొప్ప అవకాశాన్ని భారత రాజ్యాంగం భారతీయ ఓటర్లకు కల్పించిందని,నేను ఒక్కడిని ఓటు హక్కు వినియోగించుకోకపోతే ఏమవుతుందిలే అనే భావనను మనసులో నుండి తొలగించి 100 శాతం పోలింగ్ నమోదయ్యేలా కృషి చేయాలన్నారు.

# గెట్ రెడీ.. 'డబుల్ ఇస్మార్ట్' టీజర్ వచ్చేస్తోంది

యంగ్ హీరో రామ్ పోతినేని, డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్ తెరకెక్కుతున్న చిత్రం డబుల్ ఇస్మార్ట్. 'ఇస్మార్ట్ శంకర్' సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా రూపొందుతుంది. తాజాగా ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్ ను వదిలారు మేకర్స్. ఈ సినిమా టీజర్ ను మే 15న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం పోస్టర్ ను వదిలారు. దీంతో టీజర్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.ఈ సినిమాను పూరిజగన్నాథ్, ఛార్మి కౌర్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మెలోడీ బ్రహ్మ మణిశర్మ మ్యూజిక్ అందిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఫైనల్ షూటింగ్ షెడ్యూల్ ను మేకర్స్ రీసెంట్ గా ప్రారంభించారు. త్వరలోనే విడుదల చిత్రీకరణ పూర్తి చేసి విడుదల తేదీని ప్రకటించనున్నారు.




# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్‌టిఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాపోలు లింగస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం సైదాబాద్ లోని ఆయన నివాసంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లను కోరారు. ఎన్నికల రోజును సెలవు దినంగా కాకుండా ఒక పండుగలా భావించి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటును వేయాలని పేర్కొన్నారు. ఓటు వేయడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ బంధు మిత్రులకు , సన్నిహితులకు ప్రతి ఒక్కరికీ ఓటు విలువ తెలియజేయడంతోపాటు ఓటును తప్పకుండా వేసి ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవా లని కోరారు. ప్రజా స్వామ్యం లో రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప ఆయుమని దానిని వృధా చేసుకోవద్దని కోరారు. ఓటు మన ఆయుధమని ఒక భాధ్యత కలిగిన పౌరుడిగా ఓటును వినియోగించుకుని ప్రజలకు మేలు చేసే సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ఇండ్లలలో ఉండకుండా ప్రజలందరూ బయటకు వచ్చి తమ ఓటును వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రతి ఓటరు స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎల్బీనగర్ సెగ్మెంట్ లో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని (ఏఆర్ఓ) పంకజ పర్యవేక్షణ లో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని సంబంధిత సిబ్బందికి అప్పగించి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనరేట్ సి పి తరుణ్ జోషి సరూర్నగర్ ఇండోర్ స్టేడియానికి చేరుకొని ఏ ఆర్ ఓ పంకజను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# రాజస్థాన్ పై చెన్నై విజయం



ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని పోరులో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ పంజా విసిరింది. లో స్కోర్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ ను చిత్తుగా ఓడించింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా రుతురాజ్ గైక్వాడ్(42 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కీలక ఆటగాళ్లు విఫలమైనా.. డారిల్ మిచెల్(22), రచిన్ రవీంద్ర(27) మెరుపులతో సీఎస్కే 5 వికెట్ల తేడాతో గెలిచి.. 14 పాయింట్లు సాధించింది.
చెపాక్‌లో రాజస్థాన్ నిర్దేశించిన స్వల్ప ఛేదనలో చెన్నై ఇన్నింగ్స్ ఆదిలో నత్తను తలపించింది. స్టార్ ఆటగాళ్లు రచిన్ రవీంద్ర(27) వెనుదిరిగాక వచ్చిన డారిల్ మిచెల్(22) అటాకింగ్ గేమ్ ఆడాడు. అయితే.. చాహల్ అతడిని ఎల్బీగా ఔట్ చేయగా.. 67 వద్ద సూపర్ కింగ్స్ రెండో వికెట్ కోల్పోయింది. మోయిన్ అలీ(10), శివం దూబే(18), రవీంద్ర జడేజా(5) లు తక్కువ స్కోర్‌కే వెనుదిరిగినా.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఒంటరి పోరాటం చేశాడు.

## వికెట్లకు అడ్డంగా పరుగెత్తి

ఆదుకుంటాడనుకున్న జడ్డూ రనౌట్ తప్పించుకునేందుకు వికెట్లకు అడ్డంగా పరుగెత్తి ఔటయ్యాడు. అక్కడితో చెన్నై అభిమానుల్లో ఉత్కంఠ. అయితే.. ఇంప్యాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ(15 నాటౌట్) అండగా గైక్వాడ్ దంచాడు. బర్గర్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన గైక్వాడ్ చెన్నైని విజయానికి చేరువ చేశాడు. బౌల్ట్ వేసిన 19వ ఓవర్లో రిజ్వీ వరుసగా రెండు బౌండరీలు బాదడంతో చెన్నై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.
ప్లే ఆఫ్స్ రేసుకు అడుగు దూరంలో నిలిచిన రాజస్థాన్ రాయల్స్ కీలక పోరులో తడబడింది. టాప్ ఆటగాళ్లు యశస్వీ జైస్వాల్(24), జోస్ బట్లర్(21), కెప్టెన్ సంజూ శాంసన్()లు ఆడలేమంటూ చేతులెత్తేయగా.. రాజస్థాన్ స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. రియాన్ పరాగ్(47 నాటౌట్), ధ్రువ్ జురెల్(28)ల అద్భుతంగా పోరాడడంతో నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 141 రన్స్ కొట్టింది. సొంత మైదానంలో సిమర్జిత్ సింగ్(3/26), తుషార్ దేశ్‌పాండే(2/30)లు రాణించారు.

# పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

## జాయింట్ కలెక్టర్ బి.ఎస్ లత

టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



పార్లమెంటు ఎన్నికల కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని జాయింట్ కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు. తదనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎండ వేడి లేకుండా టెంట్లు, తాగునీరు కల్పించామన్నారు. అంగవైకల్యం ఉన్న ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి తగు ఏర్పాటును పరిశీలించారు. పోలింగ్ చీట్టీ లేదని ఎవరు కూడా అధైర్య పడొద్దని, 12 రకాల గుర్తింపు కార్డులను ఎన్నికల సంఘం గుర్తించిందని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి 1201 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అందుకోసం ఎన్నికల సిబ్బందికి గతంలోనే ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు వృద్ధులకు సైతం ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి వాటికి తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణను పరిశీలించేందుకు మైక్రో అబ్జర్వర్లను వెబ్ కాస్టింగ్ ను ఉపయోగించినట్లు తెలిపారు. ఈవీఎం యంత్రాలను ఉదయం ఐదు గంటలకే మాక్ పోలింగ్ నిర్వహించాలని అధికారులకు తెలిపినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ఎక్కడైనా ఈవీఎంల మొరాయిస్తే అధికారుల దృష్టికి తీసుకెళితే వెంటనే సరి చేస్తామన్నారు .ఎన్నికల నిర్వహణ నిమిత్తం సెక్టోరియల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు.
ఎన్నికల సిబ్బందిని ఈవీఎం యంత్రాలతో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వారికి రక్షణగా పోలీస్ బందోబస్తు నియమించామని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఎవరైనా ప్రయత్నించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై పోలీస్ కేసులు పెడతామన్నారు. తమకు కేటాయించిన రూట్ అధికారులు రూట్ మ్యాప్ చెక్ చేసుకుని ఈవీఎంలతోపాటు సెక్టోరియల్ అధికారి పిఓలు, 383,ఏపీవోలు,383, ఓపిఓలు 385 మొత్తం కలిపి 1532, 34 రూట్ సెక్షన్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది పోలీసులు కలిసి ఎవరికీ కేటాయించిన పోలీస్ స్టేషన్లకు సిబ్బందిని పంపుతున్నట్లు తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించేంతవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి ఒక్క రాజకీయ పార్టీ సమన్వయం పాటించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు.

TIMES OF VARTHA (13-05-24)ff_times of varha main (13-2).qxd 5/13/2024 5:02 AM Page 5



# వర్ధన్నపేటలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**పుస్కోస్ స్కూల్‌లో ప్రత్యేకంగా మహిళలచే పోలింగ్ బూత్**

**గవర్నమెంట్ స్కూల్‌లో యువకేంద్రం ఏర్పాటు**





టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. కొత్త బస్టాండ్ సమీపంలోని పుస్కోస్ హైస్కూల్, ఫిరంగిగడ్డ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పుస్కోస్ హైస్కూల్ లో 203 పోలింగ్ బూత్ ను పూర్తిగా మహిళలతో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో 206 పోలింగ్ బూత్ లో యువత ఆధ్వర్యంలో ప్రత్యేక బూత్ ఏర్పాటు చేశారు. ఈవీఎంలు సహా, ఎన్నికల సామాగ్రినంతా పోలింగ్ అధికారులు తనిఖీ చేసి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## ఇండోనేషియాలో భారీ వరదలు ..

## 28 మంది మృతి

జకార్తా : ఇండోనేషియాను భారీ వరదలు ముంచెత్తాయి. కొండచరియలు విరిగిపడటంతో 28 మంది మరణించారు. నలుగురు గల్లంతయ్యారని ఆదివారం అధికారులు తెలిపారు. ఇండోనేషియాలోని సుమత్రా ప్రావిన్స్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు ముంచెత్తడంతో 28 మంది మృతి చెందారని ప్రావిన్షియల్ రెస్క్యూటీమ్ చీఫ్ అబ్దుల్ మాలిక్ పేర్కొన్నారు. గల్లంతైన నలుగురి కోసం గాలిస్తున్నామని అన్నారు. వరదలతో తన్హ్ దతార్ రీజెన్సీకి బురద కొట్టుకొచ్చిందని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (బీఎన్‌బీపీ) ఓ ప్రకటనలో తెలిపింది. ఉప జిల్లాలను ప్రభావితం చేసిందని, 84 హౌసింగ్ యూనిట్లు, 16 వంతెనలు ప్రభావితమ య్యాయని వెల్లడించింది. రహదారిని పునరుద్ధరించేందుకు భారీ యంత్రాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు.

## ఇండోనేషియాలో పేలిన

## అగ్నిపర్వతం..

ఇండోనేషియాలో ఇటీవల కాలంలో అగ్నిపర్వతాలు పేలుతున్న ఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. తాజాగా బుధవారం తూర్పు ఇండోనేషియాలోని ఒక అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు. అలాగే రెండవ అత్యధిక స్థాయి హెచ్చరికను జారీ చేశారు. ఉత్తర మలుకు ప్రావిన్స్‌లోని హల్మహెరా ద్వీపంలో ఉన్న మౌంట్ ఇబు పర్వతం ఉదయం 11 గంటలకు విస్ఫోటనం చెందింది. దీంతో దాని నుంచి భారీ స్థాయిలో లావా, బూడిద, పొగ రావడంతో అక్కడి ప్రాంతం మొత్తం కూడా చీకటిగా మారిపోయింది. అగ్ని పర్వత శిఖరానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో బూడిద కమ్మేసిందని ఇండోనేషియా అగ్నిపర్వత సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది

## సినీ ఇండస్ట్రీలో విషాదం..

## త్రినయిని సీరియల్ నటి దుర్మరణం

**హైదరాబాద్:** సినీ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. త్రినయిని సీరియల్‌తో పాపులర్ అయిన బుల్లితెర నటి పవిత్ర జయరాం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శేరిపల్లి(బి) గ్రామం సమీపంలో ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం కుడివైపున హైదరాబాద్ నుంచి వనపర్తి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పవిత్ర జయరాం అక్కడికక్కడే మరణించింది. కర్ణాటకలోని తన స్వగ్రామానికి వెళ్లి తిరిగొస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ యాక్సిడెంట్‌లో పవిత్ర జయరాం బంధువు ఆపేక్ష, డ్రైవర్ శ్రీకాంత్, సహ నటుడు చంద్రకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, పవిత్ర జయరామ్‌కు ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. పెద్దగా చదువుకోకపోవడంతో ఆమె హౌస్ కీపర్‌గా, సేల్స్ గర్ల్‌గా, లైబ్రరీ అసిస్టెంట్‌గా చిన్న చిన్న పనులు చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లకు ఓ కన్నడ దర్శకుడి దగ్గర అసిస్టెంట్‌గా చేరింది. ఆ పరిచయంతో సీరియల్స్‌లో చిన్న చిన్న పాత్రలు చేసింది. కన్నడలో రొబో ఫ్యామిలీ అనే సీరియల్‌తో బుల్లితెరకు ఎంట్రీ ఇచ్చింది. నిన్నే పెళ్లాడతా సీరియల్‌తో తెలుగులో అవకాశం దక్కించుకుంది. త్రినయిని సీరియల్‌తో మంచి పేరు తెచ్చుకుంది.


## పెరిగిన నాన్‌వెజ్ భోజనం రేటు..

## తగ్గిన వెజ్ మీల్స్ రేటు..!

**హైదరాబాద్:** ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ కీలక డేటాను విడుదల చేసింది. ఇటీవల దేశవ్యాప్తంగా నిత్యావసరాల సరుకుల ధరలు పెరుగుతున్న విషయం తెలిసిందే. ద్రవ్యోల్బణం నేపథ్యంలో వంటిల్లుపై భారం పడుతున్నది. గతేడాదితో పోలిస్తే వ్యయం పెరిగినట్లు క్రిసిల్ డేటా వెల్లడించింది. ఇంటి శాఖాహార భోజనం ఖరీదవుతుండగా.. మాంసం భోజనం రేటు తగ్గడం విశేషం. ఏప్రిల్ మాసానికి వంటింటికి సంబంధించిన ఖర్చుల నివేదికను విడుదల చేసింది. గతేడాది ఏప్రిల్ నాటితో పోలిస్తే.. ఈ ఏడాది ఇదే నెలతో పోల్చి చూసింది. ఈ రెండు సమయాల్లో శాఖాహార, మాంసాహార భోజన ఖర్చులను సరిచూసింది. ఈ ఏడాది కాలంలో వెజ్ ఖర్చు 8శాతం మేర పెరిగింది. అదే సమయంలో నాన్‌వెజ్ ఖర్చు 4శాతం మేర తగ్గుముఖం పట్టింది. అయితే, ఉల్లిపాయలు, టమాటా, బంగాళదుంపలతో పాటు కూరగాయలు, పప్పుల ధరలు ఆకాశాన్నంటుతుండడంతో వెజ్ మీల్స్ ఖర్చు పెరిగిందని పేర్కొంది. చికెన్ ధరలు తగ్గడంతో నాన్‌వెజ్ భోజనం ఖర్చు తగ్గిందని పేర్కొంది. వెజ్ భోజనంలో రోటీ, ఉల్లిపాయ, టొమాటో, బంగాళదుంప, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్ ఉండగా.. మంసాహారం భోజనంలో ఇవే పదార్థాలుంటాయి. కేవలం పప్పు స్థానంలో మాంసం, గుడ్లు ఉంటాయి. ఇందులో నూనెలు, వంటగ్యాస్, ఇతర మసాలాల ఖర్చును సైతం లెక్కగడుతుంటారు.

## పంది కిడ్నీ మార్పిడి చేయించుకున్న

## వ్యక్తి మృతి



**హైదరాబాద్:** ప్రపంచంలోనే తొలిసారిగా అవయవ మార్పిడిలో భాగంగా పంది కిడ్నీ తో ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకొని చరిత్ర సృష్టించిన 62 ఏళ్ల రిచర్డ్ స్లేమాన్ మరణించారు. ఆయన స్వగృహంలో కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు ప్రకటించారు. రెండు నెలల క్రితం మసాచుసెట్స్ జనరల్ ఆస్పత్రి వైద్యులు స్లేమాన్‌కు జన్యు మార్పిడి చేసిన పంది కిడ్నీని విజయవంతంగా అమర్చారు. అది సక్రమంగా పని చేస్తుండడంతో రెండు వారాల అనంతరం డిశ్చార్జ్ చేశారు. ఆ తర్వాత రెండు నెలల పాటు అతడికి ఎటువంటి ఆరోగ్య సమస్యలూ తలెత్తలేదు. ఈ నేపథ్యంలో రిచర్డ్ ఆకస్మిక మరణానికి శస్త్ర చికిత్సకు సంబంధం లేదని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఇటీవల అతడికి చేసిన అవయవ మార్పిడి మూలంగా ఈ ఘటన జరగలేదని పరీక్షల్లో తేలింది. అయితే.. అతడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉన్నాయి"అని వైద్య వర్గాలు తెలిపాయి.

# పిడుగుపాటుకు ముగ్గురు మృతి

**మెదక్ జిల్లాలో తడుస్తున్న ధాన్యానికి టార్పాలిన్ కప్పుతుండగా తాతా మనుమడు మృతి**

**ఆదిలాబాద్‌లో ఒకరు..**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో పిడుగులు పడి ముగ్గురు మృతి చెందిన ఘటన మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆదివారం జరిగింది. మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం రామోజీపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రమైన ఐకేపీ సెంటర్‌లో ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడుస్తోందని ఆదివారం సాయంత్రం తాటిపత్రులు కప్పడానికి రైతు పాల్వంచ శ్రీరాములు(50), అతని మనమడు విశాల్ (11) వెళ్లారు.

వరికుప్పపై సంచులు కప్పి చెట్ల కిందికి వెళితే పిడుగు పడుతుందనే భయంతో అక్కడే వరికుప్ప వద్ద నెత్తులపై సంచులు కప్పుకొని కూర్చోగా వారిపై పిడుగుపడి మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామంలో ఆదివారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కాగా పిడుగు పడి, ఏడుగురికి గాయాలయ్యాయి. అందులో మామిడిపెల్లి కిరణ్(44) మృతి చెందాడు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పిడుగు పాటుకు గురైన వారిలో గ్రామస్తులు కోల భోజన్న, టింగేని రమేష్, సంటెన్న, కుందేని రమేష్, భీంరావు, అమ్ములు రమేష్ ఉన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాలపై

## సాయుధబలగాల డేగకన్ను

**లోక్‌సభ ఎన్నికలకు పోలీసు యంత్రాంగం సమాయత్తం**

**30 వేల మందికిపైగా బైండోవర్**

**స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల బందోబస్తు**



లోక్‌సభ ఎన్నిలను పురస్కరించుకుని లక్ష మందికిపైగా పోలీసులు అప్రమత్తం అయ్యారు. సోమవారం రాష్ట్రంలో జరిగే 17 లోక్‌సభ, కంటోన్మెంట్ శాసనసభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుండ టంతో ఆదివారం సాయంత్రం నుంచే ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులను మోహరించారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడటానికి కేంద్ర సాయుధబలగాలు, ఏపీఎస్పీ బెటాలియన్లు, సివిల్ పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ సాయుధబలగాలు, హెూంగార్డులు, ఇతర రాష్ట్రాల పోలీసులు కలిపి మొత్తం లక్ష మందికిపైగా పోలీసులు ఎన్నికల బందోబస్తులో పాలుపంచుకోనున్నారు. ముఖ్యంగా అత్యంత సున్నిత మైన ప్రాంతాలు, మతఘర్షణలు, రాజకీయ వైషమ్యాలు చెలరేగే పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలతో కూడిన మెరుపు దళాలు కాపుకాస్తున్నాయి. అలాగే, మొబైల్ స్పెషల్ దళాలు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో ప్రతి పది నిమిషాలకు ఒకసారి తిరుగుతూ బందోబస్తును పర్యవేక్షిస్తున్నాయి. మరోపక్క ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలో ప్రవేశించే 89 అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద కూడా సాయుధబలగాలతో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ప్రధాన మూడు కమిషనరేట్ల పరిధిలో 30 వేల మందికిపైగా రౌడీలు, గుండాలు, పాత నేరస్తులను బైండోవర్ చేశారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగడానికి గానూ రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రతిక్షణం క్షేత్రస్థాయి నుంచి సమాచారాన్ని తెప్పించుకుంటున్నారు. తగిన చర్యలను తీసుకుంటున్నారు. రాష్ట్ర డీజీపీ రవిగుప్తా స్వీయపర్యవేక్షణలో శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ సంజరు కుమార్ జైన్ నేతృత్వంలో ఈ కంట్రోల్ రూమ్ నడిపిస్తున్నారు. పోలింగ్ ప్రక్రియ నుంచి ఓట్ల లెక్కింపు దశ వరకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తున్నదని డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఇదిలా ఉంటే పోలింగ్ పూర్తికాగానే కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేలా ప్రత్యేక సెక్యూరిటీ దళాలను కూడా ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీఆర్‌పీఎఫ్, ఏపీఎస్పీ బెటాలియన్, సివిల్ పోలీసులతో మూడంచెలుగా భద్రతను ఏర్పాటు చేశారు. ఇక, రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం ఉన్న ఉత్తర తెలంగాణలోని ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలలో మావోయిస్టుల నుంచి ఎలాంటి ప్రమాదం రాకుండా గ్రేహౌండ్స్ బలగాలతో కూబింగ్ ఆపరేషన్లను ఉధృతం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రక్రియకు,

## నిన్ను నరహంతకుడిగానే చరిత్ర చూస్తుంది

## గుస్తావో పెట్రో



గాజాలో పెద్దయెత్తున మారణహోమం సృష్టిస్తున్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుపై కొలంబియా తొలి వామపక్ష అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'మిస్టర నెతన్యాహు! వేలాది మంది అమాయక పౌరులపై బాంబులేసి చంపడం హీరోయిజం అనిపించుకోదు. చరిత్ర నిన్ను నరహంతకుడిగానే చూస్తుంది. ఐరోపాలో లక్షలాది మందిని చంపిన ఫాసిస్టు హిట్లర్‌కు, మీకు తేడా లేదు' అని పెట్రో విమర్శించారు. అంర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పెట్రో మాట్లాడుతూ, 'పాలస్తీనా దేశాన్ని మొత్తంగా తుడిచేసేందుకు ఇజ్రాయిల్ పాల్పడుతుంటే మనం చేష్టలుడిగినట్లు కూర్చోలేం. పాలస్తీనా అదృశ్యమవడం అంటే మానవాళి కనుమరుగవడంతో సమానం. అందుకే దురాక్రమణదారు అయిన ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలను పూర్తిగా తెగదెంపులు చేసుకున్నాం ' అని చెప్పారు. ఇజ్రాయిల్‌తో సంబంధాలు తెగదెంపులు చేసుకున్న రెండవ లాటిన్ అమెరికా దేశం కొలంబియా. అంతకుముందు బొలీవియా ఈ పని చేసింది. కొలంబియా తరువాత హొండూరస్, మెక్సికో సమీపంలోని బెలిజ్ కూడా ఇదే బాటలో నడిచాయి.

### హిట్లర్‌ను తలపిస్తున్న నెతన్యాహు: ఎర్డోగన్

హిట్లర్ అనుసరించిన క్రూరమైన పద్ధతులనే నెతన్యాహు పాలస్తీనీయుల ఊచకోతకు అనుసరిస్తున్నాడని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ విమర్శించాడు. గతంలో హిట్లర్ గ్యాస్ చాంబర్‌లోపెట్టి వేలాది మంది అమాయక పౌరులను సామూహికంగా చంపడం, యూదులు నివసించే ప్రాంతాలను దిగ్బంధించి వారికి నీరు, ఆహారం, మందులు, ఇంధనం అందకుండా చేయడం ద్వారా వారు ఆకలితో చనిపోయేలా చేశాడు. ఇప్పుడు నెతన్యాహు అవే పద్ధతులను అనుసరిస్తున్నాడని అన్నారు.

### విద్యార్థుల ఉద్యమం విస్తరణకు యత్నాలు

గాజాకు సంఘీభావంగా అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థులు ఏప్రిల్ 18న ప్రారంభించిన గుడారాల ఉద్యమం దావానలంలా వ్యాపించి అనతి కాలంలోనే 80 యూనివర్సిటీలకు విస్తరించింది. అటు నుంచి ప్రపంచ నలుమూలలకూ పాకింది. విద్యార్థులు శాంతియుతంగా చేపట్టిన ఈ ఉద్యమం వల్ల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకున్నా అమెరికా ప్రభుత్వం, యూనివర్సిటీల యాజమాన్యాలు హింసాత్మక పద్ధతుల్లో ఈ ఉద్యమాన్ని అణచివేసేందుకు యత్నిస్తున్నాయి. విద్యార్థులు ప్రారంభించిన ఈ సంఘీభావ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన కొత్త మార్గాల గురించి ప్రొఫెసర్లు, ఇతర అధ్యాపక సిబ్బంది దృష్టి సారించారు. మే8న మొదటి ఫ్యాకల్టీ నిరసన గుడారాలన్ని న్యూయార్క్ సిటీలో ది న్యూ స్కూల్ ఫ్యాకల్టీ ప్రారంభించారు.రిటైర్డు టీచర్లు కూడా వీరికి మద్దతుగా ముందుకొస్తున్నారు. నార్త్ కరోలినా నుండి కాలిఫోర్నియా వరకు కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్నాతకోత్సవాల్లో గాజాలో ఇజ్రాయిల్ దుర్మార్గాలను నిరసిస్తూ కొందరు నినదించారు. వర్జీనియాలోని కామన్వెల్త్ యూనివర్సిటీలో డజన్ల కొద్దీ విద్యార్థులు గాజాకు సంఘీభావంగా గొంతెత్తారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066